# సత్తాచాటిన 'సర్కారు' విద్యార్థులు

- 'పది'విద్యార్థులనుఅభినందించిన ఉపాధ్యాయులు
- 'పది'లో గురుకులాల ప్రభంజనం




మౌనిక(గిర్మాపూర్, జడ్పీహెచ్ఎస్) 540
రచన(మేడ్చల్, జడ్పీహెచ్ఎస్(బాలికలు)) 570



ఘట్‌కేసర్ మండల టాపర్‌గా నిలిచిన ఎదులాబాద్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి బి. ప్రవళిక.(541)



ఘట్‌కేసర్‌మండల ద్వితీయ టాపర్‌గా నిలిచిన చందన(527)



ఘట్‌కేసర్ మండల తృతీయ స్థానంలో నిలిచిన తరంగ్.(525)



జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌస్(538/600)



బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. ఉషా(528/600)



551మార్కులు సాధించిన కాప్రా జడ్పీ హైస్కూల్ విద్యార్థి యగ్నేశ్వర్



కీసరగుట్ట గురుకుల పాఠశాల విద్యార్థి జి . లక్ష్మీప్రసన్నకు 537 మార్కులు



కీసరగుట్ట గురుకుల పాఠశాల విద్యార్థి కె. హర్షితకు 523 మార్కులు



కీసరగుట్ట గురుకుల పాఠశాల విద్యార్థి ఎం. మానిషకు 515 మార్కులు



కీసరగుట్ట గురుకుల పాఠశాల విద్యార్థి కె. నక్షత్రకు 513 మార్కులు

**మేడ్చల్, ఏప్రిల్ 30 :** బుధవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో ఇంటర్‌లో మాదిరిగానే జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించింది. గత మూడేళ్లతో పోల్చి తే అత్యధికంగా శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 896 ఉండగా పదో తరగతి పరీక్షకు 47,235 మంది హాజరయ్యారు. అందులో 42,870 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 90.76గా నమోదైంది. పదిలో కూడా ఇంటర్ మాదిరిగానే ఉత్తీర్ణతలో బాలికలే పై చేయి సాధించారు. బాలికలు 22,748 మంది పరీక్షలకు హాజరు కాగా 21,062 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 92.59గా నమోదైంది.బాలురు 24,487 మంది హాజరు కాగా 21,808 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 89.06గా నమోదైంది. గత మూడేండ్లను తీసుకుంటే 2022-23 విద్యా సంవత్సరంలో 90.72 శాతం, 2023-24లో 89.61 శాతం మంది ఉత్తీర్ణులు కాగా ఈ సారి 90.76 శాతం మంది ఉత్తీర్ణలయ్యారు.

- **మేడ్చల్:** మేడ్చల్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు సత్తా చాటాయి. ప్రైవేట్ ధీటుగా అత్యధిక మార్కుల సాధించడంలో పోటీ పడ్డాయి. మేడ్చల్ మండలంలో 13 ఉన్నతపాఠశాలలు ఉండగా 583 మంది పరీక్షలకు హాజరయ్యారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని గిర్మాపూర్ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 92 శాతం శ్రీరంగవరం, 88 శాతంమునీరాబాద్, 85 శాతం గౌడవెల్లి, 80 శాతం చొప్పున మేడ్చల్, గుండ్లపోచంపల్లిలో జిల్లా పరిషత్ పాఠశాలలు ఉత్తీర్ణతో సత్తా చాటాయి. అత్యధిక మార్కులలో మేడ్చల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన రచన 570 మార్కులు సాధించి, మండల టాపర్ గా నిలిచింది. అలాగే 500 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిలో మేడ్చల్ జడ్పీహెచ్ఎస్(బాలురు)కు చెందిన రాహుల్ 525, గుండ్లపోచంపల్లికి చెందిన సాక్షి 520, శర్మిల 513, జడ్పీహెచ్ఎస్ ఆత్వెల్లికి చెందిన వంశీ 556, గణేశ్ 534, గౌడవెల్లి జడ్పీహెచ్ఎస్కు చెందిన చరణ్ 508, గిర్మాపూర్‌జడ్పీహెచ్‌కు చెందిన మౌనిక 540, జడ్పీహెచ్ఎస్ (బాలికలు)కు చెందిన సోనాలీ కాంబ్లే 530, రావల్కోల్కు చెందిన ఉమా 532, నూతన్కల్కు చెందిన వర్షిణి 528, అక్షయ్ 522, డబిల్పూరు చెందిన గులానాక్ 539, కీర్తన 533, మునీరాబాద్‌కు చెందిన శివచందన్ 535, శ్రీరంగవరంకు చెందిన హరిప్రియ 558, జువేరియా అంజుమ్ 530 మార్కులు సాధించారు.
- **కీసర:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీసరగుట్ట గురుకుల పాఠశాల సత్తాను చాటుకుంది. కీసరగుట్ట గురుకుల పాఠశాల నుంచి మొత్తం 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 68 మంది విద్యార్థులు పాసైనట్లు 95.78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తాతారావు తెలిపారు. కీసర ఉన్నత పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియంలో 83 మంది విద్యార్థులకు గాను 69 మంది విద్యార్థులు పాసు కాగా 69 శాతం, తెలుగు మీడియంలో 32 మంది విద్యార్థులకు గను 16 మంది పాసై 50 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు.జి.లక్ష్మీప్రసన్నకు 537 మార్కులు, కె. హర్షితకు 523 మార్కులు, ఎం. మానీషకు 515 మార్కులు, కె. నక్షత్రకు 513 మార్కులు సాధించిన్నట్లు తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల దమ్మాయిగూడ 75.5శాతం, జడ్పీ కీసర ఉన్నత పాఠశాల 74శాతం, జడ్పీప యాద్గార్‌పల్లిలో 71శాతం, జడ్పీ చీర్యాల్‌లో 68శాతం, జడ్పీ భోగారంలో 57 శాతం ఉత్తీర్ణత సాధించారు.
- **బోడుప్పల్:** పదవ తరగతి ఫలితాల్లో బోడుప్పల్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు నూటికి 100%శాతం ఉత్తీర్ణత సాధించారు. శ్లోక పటేల్ 567/600, నేహ 560/600, శీఘశ్రీ 556/ 600, సిమ్రా 552/600, హారిక 550/600 మార్కు లు సాధించినట్లు ప్రిన్సిపాల్ అరుంధతి వెల్లడించారు. 5,6,7 తరగతుల మైనార్టీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు. వివరాలకు 73311 70804 సంప్రదించాలని ఆమె సూచించారు.
- **కాప్రా:** పదోతరగతి ఫలితాల్లో కాప్రాజడ్పీ హైస్కూల్ విద్యార్థులు 81. 74శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 126 మంది (తెలుగు -39, ఇంగ్లీషు మీడియం -87)విద్యార్థులు పరీక్షలు రాయగా 103 (తె.మీ-28-71.79 శాతం, ఇ.మీ-75-86. 21శాతం) మంది ఉత్తీర్ణులు (81.74శాతం) అయినట్టు కాప్రా జడ్పీ హెచ్ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌బాబు వెల్లడించారు. మొత్తం 600 మార్కులకు గాను 524 మార్కులు సాధించిన యగ్నేశ్వర్(తె.మీ) స్కూల్ టాపర్‌గా నిలిచాడు. బాలికల నుంచి 526 మార్కులు తెచ్చుకొన్న జయంతి అమ్మాయిల టాపర్‌గా నిలిచింది. విజయదుర్గ -524, యశ్వంత్-519, సుమతి -514, హర్షిత -513, హసన్-509, చరణ్-506మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఏడాది 81.74శాతం ఉత్తీర్ణులు అయ్యారు.
- **పోచారం:** పోచారం మున్సిపాలిటీలోని అన్నోజిగూడ పాఠశాల నుంచి 40మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 30 మంది ఉత్తీర్ణుళయ్యారు. 75శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో ఆర్.కళ్యాణ్ 465,ఆర్.వర్ష 639,శృతి 429 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు.ప్రతాపసింగారం పాఠశాలలో 64మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 79.69శాతం సాధించారు. ఉన్నీసా 486,డి.భాస్కర్ 466 మా ర్కులు సాధించి పాఠశాలలో ప్రథమంగా నిలిచారు. కొర్రెముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 94మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,61మంది ఉత్తీర్ణపొంది 64.89శాతం సాధించారు.అమూల్ తరాంగ్525, సాయివాణి 519,భరద్వజ 472 మార్కులు పొంది పాఠశాల ప్రథమంగా నిలిచారు.
- **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ మండల పరిధిలోని 9 జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు 75.26 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు. మండల పరిధిలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 230 మంది బాలురు, 205 మంది బాలికలు పదో తరగతి పరీక్షలు రాయగా 152 మంది బాలురు, 213 మంది బాలికలు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మొత్తం485 మందికి గాను 75.26% విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. మండల పరిధి ఎదులాబాద్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ప్రవళిక (541), చందన (527) కొర్రెముల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తరంగ్ (525) మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను అభినందిస్తున్నట్లు ఎంఈవో శ్రీధర్ తెలిపారు.
- **జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 93 మం ది విద్యార్థులు పాసవ్వగా, 66.9శాతం ఉత్తీర్ణతగా నమోదైందని, గౌస్(600/538) దేవేందర్‌నగర్‌కు చెందిన విద్యార్థి సత్తా చాటాడని ప్రిన్సిపాల్ అజామోహినుద్దీన్ తెలిపారు. కాగా బాలాజీనగర్ ఉన్నత పాఠశాలలో టాపర్‌గా నిలిచిన అరుణ్‌తేజ్ (600/533) కె. ఉషా (600/ 528), జెనిలియా డేవిడ్ (52 5),జి.రూపా (513),సింధూ వర్షిణి (511), అన్నప్రతాప్‌సింగ్(509), 119మంది విద్యార్థులు పాసవ్వగా, 75శాతం ఉత్తీర్ణతగా నమోదైందని ప్రిన్సిపాల్ నర్సిం హ తెలిపారు.పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వరకు జరగుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.
- **మేడ్చల్‌కలెక్టరేట్:** నాగారం మున్సిపాలిటీ పరిధి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో 117 మంది ఉత్తీర్ణ త సాధించి, కీసర మండ లంలో మొదటి స్థానంలో నిలిచింది. ఆ పాఠశాలకు చెందిన సుహాసిని 542, లక్ష్మీకీర్తన 520, లిఖిత్ 514మార్కులు సాధించారు.

**శామీర్‌పేట్:** లక్ష్మాపూర్ జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రియాంక 556 మార్కులతో మూడు చింతలపల్లి మండల టాపర్‌గా నిలువగా, లాల్‌గడి మలక్‌పేట్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కీర్తి 542 మార్కులతో శామీర్‌పేట్ మండల టాపర్‌గా నిలిచిం దని ఎంఈఓలు భాగ్యమణి, కలాకర్‌లు తెలిపారు. మూడుచింతలపల్లి మండలంలో మొత్తం 179 మందిలో పరీక్ష రాయగా 143 మంది ఉత్తీర్ణత సాధిం చారు.(ద్వితీయ) అంజలికి 507, (తృతీయ) భాను ప్రియ 505 మార్కులతో టాపర్లుగా నిలిచారు. శామీ ర్‌పేట్ మండలంలో తుంకుంట విద్యార్థి (ద్వితీయ) లహరి 536, పొన్నాల్ విద్యార్థి (తృతీయ)హారిక 533 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. పొన్నాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కమలాకర్ తెలిపారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఆర్‌పీఎఫ్ తనిఖీలు



చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టిన ఆర్‌పీఎఫ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది

**చర్లపల్లి, ఏప్రిల్ 30 :** చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఆపీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌కే.మినా ఆధ్వర్యంలో బుధవారం సిబ్బందితో కలిసి ఆయన తనిఖీలు చేపట్టారు. రైల్వే టెర్మినల్‌లోని పార్కింగ్, రిజర్వేషన్ కౌంటర్, వెయిటింగ్ హాళ్లు, ప్లాట్‌ఫారమ్, పార్శిల్ కార్యాలయంతో పాటు పలు రైళ్లల్లో తనిఖీలు చేపట్టారు. అదే విధంగా రైలు నెంబర్లు 12713, 17230రైలులో ప్రయాణికులతో పాటు పార్శిల్ భోగిలలో తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా రైల్వే టెర్మినల్, రైలులో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేవని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐపీఎఫ్ అధికారి అనిల్‌కుమార్‌తో పాటు డాగ్‌స్క్వాడ్ సిబ్బంది, ఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తులకు ఘనంగా సన్మానం



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు పూజ, చిరాగ్‌మెహతా, అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి తదితరులు

**చర్లపల్లి,ఏప్రిల్30:** మేడ్చల్, మల్కాజిగిరి కోర్టు నుంచి బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా సన్మానించారు.కొంత కాలంగా జిల్లా కోర్టులో న్యాయమూర్తులుగా పనిచేసిన కే.పూజ వరంగల్ కోర్టుకు,న్యాయమూర్తి చిరాగ్ మెహతా కరీంనగర్‌కు బదిలీయ్యారు. దీంతో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాపిరెడ్డి, ఉపాధ్యాక్షురాలు మాధవి, కోశాధికారి ముర ళి, కమిటీ సభ్యులు, న్యాయవాదులు రాధప్రసన్న, ప్రశాంత్, చౌరీష్‌కుమార్, దినేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడికి ఘన నివాళి

**మల్లాపూర్, ఏప్రిల్ 30:** వీరశైవుల ఆరాధ్య గురువు మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా, కాప్రా వీర శైవ సమాజం మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేశాయి బండే గౌడ, వుల్లెం బాలరాజ్‌తో కలిసి బుధవారం హౌసింగ్ బోర్డులోని మహాత్మా బసవేశ్వర విగ్రహానికి బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ వంజరి నివాళులర్పిచారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి స్పందన




ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన వివిధ శాఖల ప్రతినిధులు

**నేరేడ్‌మెట్, ఏప్రిల్ 30:** ఆల్ ఇండియా లీనస్ ఆర్గనైజేషన్ 4వ చార్టర్ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ లీనస్ డిస్ట్రిక్ సభ్యులు బుధవారం వినాయకనగర్‌లోని కమ్యునిటీహాల్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన వైద్యుల సహకారంతో లీనస్ డిస్ట్రిక్ , సయోధ్య ఎన్‌జీవో సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వినాయక్‌నగర్ నివాసితులు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా 2వ వైస్ ప్రెసిడెంట్ లీనస్ మీరా సురేష్, శ్యామల, నీలిమ, లీనస్ దీరజ్ రాణి, కృష్ణవేణి, స్వప్న,సుమబాల ఉన్నారు.

## ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఏ) కోర్సుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

## ఫార్మ్ డీ పరీక్ష ఫీజు స్వీకరణ

**ఉస్మానియాయూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్ డీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల అన్ని సంవత్సరాల ఇన్‌స్టాంట్ పరీక్ష ఫీజును మే 7వ తేదీ లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను మే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## ఆశ్రమంలో గుర్తుతెలియని బాలుడు

దుండిగల్, ఏప్రిల్ 30 : గుర్తుతెలియని బాలుడిని దుండిగల్ పోలీసులు చేరదీసి బాలుర ఆశ్రమంలో అప్పగించారు. సీఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. 4-5 ఏండ్లు ఉన్న గుర్తు తెలియని బాలుడు బుధవారం ఉదయం దుండిగల్ లోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్ -5 వద్ద ఒంటరిగా, దీనంగా కనిపించడంతో అటుగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు చేరదీసి పీఎస్ కు తీసుకువచ్చారు. బాలుడిని తన తల్లిదండ్రులకు అప్పగించేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ బాలుడు మాట్లాడక పోవడంతో అల్వాల్‌లోని ఆశ్రమానికి అప్పగించారు. అయితే బాలుడి వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. 7780553785,8712568303 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## రాతిని తొలిచి..ప్లాట్లుగా మలిచి



బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్ లోని సర్వేనం. 294లో రాతిగుట్టను తొలిచి చదును చేసిన దృశ్యం

దుండిగల్ : కాదేది కబ్జాకు అనర్హం.. అన్న రీతిలో అక్రమాలు కొనసాగుతున్నాయి. బాచుపల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో.. రోజురోజుకూ ఇండ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతుండడంతో ఇక్కడి ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను ఇంకేముంది అది బండనా..? కొండనా..! అనేది చూడకుండా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇదే తరహాలో కొందరు సర్వేనం. 294 రాజీవ్ గాంధీ నగర్ లో తమ వద్ద ఉన్న ఓ పాత పట్టాను అడ్డుపెట్టుకొని ఏకంగా రాతి గుట్టను తొలిచి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తున్నది. కొన్ని రోజులుగా ఈ తతంగం నడుస్తున్న అధికారులు ఎందుకు పనులను నిలిపిలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు వారి దగ్గర ఏ పత్రాలు ఉన్నాయంటూ అధికారులు ఉపేక్షిస్తున్నారో తెలియడం లేదని పలువురు వాపోతున్నారు. రాతిగుట్టను తొలిచి చదును చేయడం నిబంధనలకు విరుద్ధమేనని పేర్కొంటున్న అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద ఉన్న పత్రాలు కంటే మిక్కిలి ప్రభుత్వ భూమిని చదువు చేస్తున్న ఎందుకు ఉపేక్షిస్తున్నారో.. తెలుపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఏమైనా ప్రభుత్వ స్థలాన్ని హారతి కర్పూరంలా కాజేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గిర్దావర్ పై బదిలీ వేటు

దుండిగల్, ఏప్రిల్ 30 : గండి మైసమ్మ- దుండిగల్ మండలం గిర్దావర్ (ఆర్ఐ) అన్వేష్ పై బదిలీ వేటు పడింది. కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న అన్వేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ భూములను కాపాడటంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, భూ కబ్జాదారులతో మిలాకత్ అయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నెల 22న మండల పరిధిలోని డి.పోచంపల్లి, సర్వేనం.120 లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములపై పేట్రేగుతున్న భూ కబ్జాదారులు పేరిట శీర్షిక ప్రచురితమైన విషయం విదితమే. అదేరోజు ప్రభుత్వ స్థలంలో వెలసిన ఓ నిర్మాణానికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసిన గిర్దావర్ తిరిగి తన ఫిర్యాదును వాపస్ తీసుకోవడంపై ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన గిర్దావర్లతో పాటు పలువురు సీనియర్ అసిస్టెంట్లను కలెక్టర్ గౌతమ్ బుధవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## జై జవాన్ కాలనీలో కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవాలి

**కాప్రా, ఏప్రిల్ 30:** ఏఎస్‌రావునగర్ డివిజన్ జైజవాన్‌కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ పది కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని, అవి జీహెచ్ఎంసీకి చెందినవని, అధికారుల నిర్లక్ష్యం వల్ల జీహెచ్ఎంసీకి రూ. కోట్ల నష్టం వాటిల్లుతున్నదని పేర్కొంటూ జిల్లా సమాచార హక్కు సాధన సమితి ప్రతినిధి తాడూరు గగన్‌కుమార్ ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుమేరకు ఉన్నతాధికారులు స్పందించి, సదరు కమర్షియల్ షట్టర్లను కాప్రా సర్కిల్ ఈఈ స్వాధీనం చేసుకోవాలని జీహెచ్ఎంసీ ఎస్టేట్ అధికారులకు తెలియజేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, కాప్రా ఇంజినీరింగ్ అధికారులు నెలలు గడుస్తున్నా స్పందించడం లేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రూ.కోట్ల ఆదాయం జీహెచ్ఎంసీ కోల్పోతున్నదని అన్నారు. వెంటనే సదరు కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని గగన్‌కుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వడదెబ్బతో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్ కేసర్, ఏప్రిల్ 30:** వడదెబ్బతో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘనపూర్ శివారులో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఘనపూర్ సమీపంలోని గ్యాస్‌పైప్ లైన్ పక్కన ఓ గుర్తుతెలియని వ్యక్తి(45) మృతి చెందినట్లు వచ్చిన సమాచారంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఆకుపచ్చ కలర్ టీ షర్టుపై ఎరుపు రంగు షర్టు వేసుకొని నడుముకు ఒక టవల్ కట్టుకొని పడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తి అనారోగ్యం వల్ల కానీ వడదెబ్బ వల్ల గాని చనిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి



జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో అగ్రిమెంట్ పత్రాలను మార్చుకుంటున్న మదన్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం

దుండిగల్ : కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఎయిర్‌లైన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మిక యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న మదన్ గౌడ్ బుధవారం యాజమాన్యంతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందం కుదిర్చారు. జిల్లా లేబర్ కార్యాలయంలో కమిషనర్ శ్యాం సుందర్ జాజు సమక్షంలో అగ్రిమెంట్ పత్రాలను మదన్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం పరస్పరం మార్చుకున్నారు. దీంతో కార్మికులకు ప్రతినెలా ఇప్పుడున్న వేతనంతో పాటు అదనంగా రూ.10,600 దక్కనున్నది.

ప్రతి సంవత్సరం రెండు జతల బూట్లు, యూనిఫాంలు, సంవత్సరానికి రూ.10 వేల చొప్పున గిఫ్ట్ రూపంలో మూడేండ్లకు రూ.30 వేలు చెల్లించబడుతుందనీ,హెల్త్ ఇన్సూరెన్స్ పరంగా ప్రతి ఉద్యోగికి రూ.2 లక్షల కవరేజ్‌తో పాటు దవాఖాన ఖర్చులు రూ.2 లక్షలు మించినపక్షంలో కంపెనీ భరించాల్సి ఉండేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో కంపెనీ సూపరింటెండెంట్ రవికుమార్,యూసఫ్ , కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సుభాష్ ,రామ్ బాబు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేశ్, శ్రీనివాస్ , కోశాధికారి నరసింహారెడ్డి , కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైకుంఠరావు, మధు పాల్గొన్నారు.


## రహదారిపై ఆటంకాలు తొలగించిన హైడ్రా

**సిటీబ్యూరో, ఏప్రిల్ 30(నమస్తే తెలం గాణ):** శామీర్‌పేట మండలం దేవరయాం జల్ గ్రామ ప్రధాన రహదారిని మూసేశా రంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేర కు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో బుధ వారం ఆ గ్రామాన్ని పరిశీలించింది. రోడ్డు కు అడ్డంగా గేట్లు పెట్టి రాకపోకలకు ఆ టంకాలు కలిగిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యా దులపై పరిశీలన జరిపి అక్కడ నిర్మించిన గేట్లతో పాటు రోడ్డుపై అడ్డంగా వేసిన బండ రాళ్లను తొలగించారు. కందకం మాదిరిగా తవ్విన చోట మట్టిని నింపి రాకపోకలను పునరుద్ధరించినట్లు హైడ్రా సిబ్బంది తెలిపారు.

## గుంతను పూడ్చి... స్ఫూర్తిని చాటి

**జవహర్‌నగర్, ఏప్రిల్ 30:** వికలాంగులకాలని నుంచి సాయి బాబా కమాన్‌కు వెళ్లే దారిలో భారీ గుంతతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరో వస్తారాని, ఏదో చేస్తారని ఆలోచించకుండా శ్రీ సాయి ఆటో యూనియన్ సభ్యులు ఈ గుంతను బుధవాం పుడ్చారు. ఆటో యూనియన్ సభ్యులు చేసిన సేవాస్ఫూర్తికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ యూత్ నాయకులు నరేందర్‌యాదవ్, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల్‌ను 'అలియాబాద్'లో కలపాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పొన్నాల్ గ్రామస్తులు

**శామీర్ పేట్, ఏప్రిల్ 30:** మండలంలోని పొన్నాల గ్రామాన్ని అలియాబాద్ మున్సిపాలి టీలో కలపాలని పొన్నల గ్రామస్తులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బుధశారం కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్‌కు బుధవారం ఆ పత్రం పంపిచారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, రఘువరెడ్డి నర్సింగరావు, కృష్ణ, స్వామి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభం

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 30 :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గూడూరు ఆంజనేయులు(అంజన్న) ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ కౌన్సిలర్ గూడూరు సబితా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో 7వ వార్డు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.